# సాహితీ సంపద

## ప్రొ.(రిటైర్డ్) కాశీ విశ్వనాథం



ప్రాచీన, ఆధునిక సాహిత్యాంశాలమీద ఆసక్తికరమైన ప్రశ్నలు ఈ శీర్షికలో మీ ముందుకి వస్తున్నాయి.

మీ సాహితీ సంపదని పరీక్షించుకోండి..సమీక్షించుకోండి..పరిరక్షించుకోండి.

సమాధానాలు ఏనెలకానెలలోనే చివరలో ఉంటాయి.

### ఎవరివీ పసిడిపలుకులు?

1. వడగాడ్పు నా జీవితమైతే
   వెన్నెల నా కవిత్వం

2. రైతుల్లారా రాజకీయ వర్షం పడుతోంది
   మోసపోయి మీరు విత్తనాలు చల్లకండి

3. రాయలసీమ చిన్నోణ్ణి
   రాళ్ళ మధ్య బ్రతికే వాణ్ణి.

4. మాదీ స్వతంత్ర దేశం
   మాదీ స్వతంత్ర జాతి..

5. మంచివాని కంఠం కంచయి మోగాలి
   మంచివాని కష్టం కనకమయి పండాలి

6. చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా
   గతమెంతో ఘనకీర్తి కలవాడా

## ఎవరివీ కలంపేర్లు ?

1. ఆరుద్ర
2. ఆత్రేయ
3. బుచ్చిబాబు
4. మంజుశ్రీ
5. బాపు
6. పఠాభి

## ఎవరివీ కావ్యకన్యకలు?

1. జైమినీ భారతం
2. జనార్దనాష్టకం
3. కాశీఖండము
4. కవిరాజ మనోరంజనం
5. ఆంధ్రనాయక శతకం
6. అంబికా శతకం

## పద్యాన్ని పూరించండి

1. గాజుకుప్పెలోన కదలక దీపం బ
దెట్టులుండు జ్ఞాన మట్టు లుండు

విశ్వదాభిరామ! వినురవేమ!
( వేమనశతకం)

2. తెలియని మనుజుని సుఖముగ
దెలుపందగు , సుఖతరముగ దెలుపగ వచ్చున్
తెలిసిన వానిం, దెలిసియు

(భర్తృహరి సుభాషితాలు)

3. కరి దిగుచు మకరి సరసికి
గరి దరికిని మకరి దిగుచు గరకరి బెరయన్
కరికి మకరి మకరికి గరి

(గజేంద్రమోక్షం)

4. లేమా! నీ దరహాస భాసుర ముఖ శ్రీ గాంచగ లేమ, రా
లేమా కొండకు, కాన్కలెవ్వియును తేలేమా సమర్పింప, కా
లేమా నీ పదపద్మభక్తులము నీ ప్రేరేపణల్లేనిచో

(శ్రీదేవీ కర్ణామృతం)

## సమాధానాలు

## ఎవరివీ పసిడిపలుకులు?

1. గుర్రం జాషువా
2. గుంటూరు శేషేంద్రశర్మ
3. పులికంటి కృష్ణారెడ్డి
4. బాలాంత్రపు రజనీ కాంతారావు
5. వరవర రావు
6. వేములపల్లి శ్రీకృష్ణ

## ఎవరివీ కలంపేర్లు ?

1. భాగవతుల శివశంకర శాస్త్రి
2. కిళాంబి నరసింహా చార్యులు
3. శివరాజు వెంకటసుబ్బారావు
4. అక్కిరాజు రమాపతిరావు
5. సత్తిరాజు లక్ష్మీనారాయణ
6. తిక్కవరపు పట్టాభిరామి రెడ్డి

## ఎవరివీ కావ్యకన్యకలు?

1. పిల్లలమఱ్ఱి పినవీరన
2. కందుకూరి రుద్రకవి
3. శ్రీనాధుడు
4. కనుపర్తి అబ్బయామాత్యుడు
5. కాసుల పురుషోత్తమ కవి
6. రావిపాటి త్రిపురాంతకుడు

## పద్యాన్ని పూరించండి

1 తెలిసినట్టి వారి దేహంబు లందున

( వేమనశతకం)

2. తెలియని నరు దెల్ప బ్రహ్మ దేవుని వశమే.

(భర్తృహరి సుభాషితాలు)

3. భరమున నిట్లతల కుతల భటు లదరి పడన్

(గజేంద్రమోక్షం )

4. శ్రీ మల్లేశ్వర దేవ హృత్కమలవాసీ! హేమ దుర్గాంబికా!

(శ్రీదేవీ కర్ణామృతం )